# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**

## భారతీ విద్యా పథకం



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (APBWC) ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2019-20 ఆర్థిక సంవత్సరానికి " భారతీ విద్యా పథకం" (BSE)ను ప్రవేశ పెడుతున్నది. బ్రాహ్మణ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించటానికి ఈ పథకం క్రింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులకు నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి ఆర్థిక సహాయంగా నిర్ధారిత మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో 2019-20 విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులకు 'అనుబంధం'లో పేర్కొన్న నియమ నిబంధనల మేరకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని/ ఆమె తల్లిదండ్రులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారైవుండి, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- విద్యార్థి తన వివరాలు ప్రజా సాధికార సర్వేలో నమోదు చేసుకుని వుండాలి.
- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.
- 2019-20 సంవత్సరంలో పాఠశాల/ కళాశాల/ ఇన్ స్టిట్యూట్/ విశ్వవిద్యాలయంలో ఏదైనా రెగ్యులర్ కోర్సు అభ్యసిస్తున్న వారై యుండాలి.
- ఇంతకు ముందు సంవత్సరం చదువు వరకు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులై యుండాలి (అనగా ఇంతకు ముందటి సెమిస్టర్లు/ సంవత్సరాలలో పూర్తి చేయని సబ్జెక్టులు ఏవీ లేని విద్యార్థులు మాత్రమే అర్హులు).
- ఇదే ప్రయోజనం కోసం ప్రభుత్వ మరియే ఇతర పథకం క్రింద ఎలాంటి సొమ్ము తీసుకుని వుండరాదు. అయితే, అర్చక సంక్షేమ ట్రస్టు ద్వారా లబ్ది పొందిన విద్యార్థులు అదనంగా ఈ పథకం క్రింద లబ్ది పొందుటకు అర్హులు.

- కోర్సు వారీగా ఆర్థిక సహాయం వివరాలతో బాటు అర్హతకు సంబంధించిన నియమ నిబంధనల వివరాలను ఈ డాక్యుమెంటుకు చేర్చిన 'అనుబంధం' లో ఇవ్వడమైనది.

**దరఖాస్తు చేసే విధానం:**

- అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను సంస్థ పోర్టల్ www.andhrabrahmin.ap.gov.in ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే పూరించి సమర్పించాలి.
- దరఖాస్తుదారులో పొందుపరచిన వివరాలు మీసేవ, ప్రజా సాధికార సర్వేలో ఇచ్చిన వివరాలతో సరిపోల్చ బడును.
- దరఖాస్తుదారులు ఆన్ లైను లో రిజిస్ట్రేషను చేసే ముందు ఈక్రింది డాక్యుమెంట్లు తమ వద్ద తయారుగా ఉంచుకోవాలి.
  - విద్యార్థి మరియు తల్లిదండ్రుల/ సంరక్షకుని ఆంధ్రప్రదేశ్ చిరునామా గల ఆధార్ కార్డులు.
  - తెల్ల రేషను కార్డు/ మీసేవ వారిచ్చిన ఆదాయ ధృవ పత్రం నెంబరు.
  - మీ సేవ వారు జారీ చేసిన ఇంటిగ్రేటేడ్ (కులం, నివాసం మరియు పుట్టిన తేదీ) ధృవ పత్రం నంబరు.
- దిగువ చూపిన పత్రముల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 1 mb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి :
  - 2019-20 విద్యా సంవత్సరానికి పాఠశాల/ కళాశాల/ ఇన్ స్టిట్యూట్/ విశ్వవిద్యాలయం వారు ఇచ్చిన స్టడీ సర్టిఫికేట్.
  - స్కూలు/ కాలేజీ/ విద్యా సంస్థ/ విశ్వ విద్యాలయము నుండి గత అన్ని సంవత్సరాల మార్కుల షీట్లు (ఎస్. ఎస్. సి. మొదలు).
  - విద్యార్థి పేరుమీద బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం కాపీ (విద్యార్థి ఖాతా ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో మాత్రమే వుండాలి. అయితే ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న వృత్తివిద్య విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే).

**ఎంపిక విధానం:**

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ (SLSC) చేస్తుంది.

**ఆర్థిక సహాయం బట్వాడా చేసే విధానం:**

- నగదు మొత్తం ఎంపిక చేయబడిన దరఖాస్తుదారుల పొదుపు ఖాతాలకు ఆన్ లైను ద్వారా బదిలీ చేయబడుతుంది
- దరఖాస్తుదారులు తమ దరఖాస్తులో పొందుపరచిన ఏదేని సమాచారం తప్పని నిర్ధారించబడినచో మంజూరు చేసిన ప్రయోజనాన్ని రద్దు చేస్తూ బట్వాడా చేసిన సొమ్మును తిరిగి వసూలు చేసే అధికారం ఆంధ్రప్రదేశ్  బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కు గలదు.

* * *

భారతీ విద్యా పథకం

అనుబంధం

## 2019-20 విద్య సంవత్సరానికి కోర్సు వారీగా అర్హత నిబంధనలు, ఆర్ధిక సహాయం వివరాలను సూచించే పట్టిక

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్ధిక సహాయం రూ. |
|---|---|---|---|
| 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు | - ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా పాఠశాలలో చదువుతూ వుండాలి.<br>- అనాధలు, దివ్యాంగులు, తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరే వున్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడును.<br>- సంరక్షకుడు/ తల్లి లేదా తండ్రి ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లి/ తండ్రి/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి పాఠశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికెట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. | 5,000/-<br>(రూ. ఐదు వేలు మాత్రమే) |
| 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు | - ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా పాఠశాలలో చదువుతూ వుండాలి.<br>- అనాధలు, దివ్యాంగులు, తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరే వున్న పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడును.<br>- సంరక్షకుడు/ తల్లి లేదా తండ్రి ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లి/ తండ్రి/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి పాఠశాల వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికెట్'.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు /స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. | 7,000/-<br>(రూ. ఏడు వేలు మాత్రమే) |
| ఇంటర్మీడియట్ లేక తత్సమానం (I.T.I., Polytechnic, T.T.C., D.Ed., D.Pharmacy మొ.) | - 2019-20 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి కళాశాల/ విద్యా సంస్థ వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికెట్'.<br>- గత అన్ని సంవత్సరాల మార్కుల షీట్లు (S.S.C. మొదలు).<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. | 10,000/-<br>(రూ. పది వేలు మాత్రమే) |

**భారతీ విద్యా పథకం** **అనుబంధం**

**2019-20 విద్య సంవత్సరానికి కోర్సు వారీగా అర్హత నిబంధనలు, ఆర్థిక సహాయం వివరాలను సూచించే పట్టిక**

| **చదువుతున్న కోర్సు** | **అర్హతలు** | **అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు** | **ఆర్థిక సహాయం రూ.** |
|---|---|---|---|
| గ్రాడ్యుయేషన్ (10+2 తర్వాత 3 సం. వ్యవధి గల ఏ రెగ్యులర్ కోర్సు అయినా ఈ విభాగంలోకి వస్తుంది. అంటే B.A., B.Com., B.Sc., మొ. B.Ed. తో సహా) | - 2019-20 విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి కళాశాల/ విద్యా సంస్థ వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- గత అన్ని సంవత్సరాల మార్కుల షీట్లు (S.S.C. మొదలు).<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. | 15,000/-<br>(రూ. పదిహేను వేలు మాత్రమే) |
| వృత్తి విద్యాకోర్సు (10+2 తర్వాత 4 సం.లు లేక అంతకుమించిన వ్యవధిగల ఏ వృత్తి విద్యా కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది) | - 2019-20 విద్యా సంవత్సరంలో భారత్ లో ఎక్కడైనా ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో వృత్తి విద్యాకోర్సు చదువుతూ వుండాలి.<br>- సంరక్షకుడు/ తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి కళాశాల/ విద్యా సంస్థ వారు ఇచ్చిన 'స్టడీ సర్టిఫికేట్'.<br>- గత అన్ని సంవత్సరాల మార్కుల షీట్లు (S.S.C. మొదలు).<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే) | 20,000/-<br>(రూ. ఇరవై వేలు మాత్రమే) |
| | (ఈ విభాగంలో B.Tech., B.Arch., M.B,B.S., B.P.T., B.A.M.S., Pharma-D, B.Pharmacy., B.H.M.S., B.VSc., B.Sc (Agri) మొ.) | | |

భారతీ విద్యా పథకం అనుబంధం

**2019-20 విద్య సంవత్సరానికి కోర్సు వారీగా అర్హత నిబంధనలు, ఆర్థిక సహాయం వివరాలను సూచించే పట్టిక**

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం రూ. |
|---|---|---|---|
| వృత్తి విద్యా కోర్సు – ఛార్టర్డ్ అకౌంటెంట్ ఇంటర్ (I.P.C.C.) | - తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- 2018 లో CPT ఉత్తీర్ణత సాధించి వుండాలి.<br>- మే 2019 లేక నవంబరు 2019 లో జరిగే CA ఇంటర్ (IPCC) కోర్సు పరీక్షకు రిజిస్టరు చేయించుకొని, ఫీజు చెల్లించి వుండాలి.<br>- అదే పరీక్ష (IPCC లేక ఫైనల్) కు ఇంతకు ముందు ఈ సంస్థ నుండి లబ్ధి పొంది వుండరాదు. | - S.S.C. మార్కుల పత్రం<br>- Intermediate మార్కుల పత్రం<br>- అండర్ గ్రాడ్యుయేట్ కై CPT ఉత్తీర్ణుడైనట్లు ఋజువు<br>- CA ఇంటర్ (IPCC) పరీక్షకై రిజిస్ట్రేషన్ మరియు ఫీజు చెల్లింపు ఋజువు.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే) | 20,000/- (రూ. ఇరవై వేలు మాత్రమే) |
| వృత్తి విద్యా కోర్సు – ఛార్టర్డ్ అకౌంటెంట్ ఫైనల్ | - తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- ఇంటర్ (IPCC) కోర్సుకు చెందిన రెండు గ్రూపులనూ 2014 తర్వాత ఉత్తీర్ణుడై మే 2019, లేక నవంబరు 2019 లో జరిగే C.A. ఫైనల్ పరీక్షకై రిజిస్టర్ చేయించుకొని ఫీజు చెల్లించి వుండాలి.<br>- అదే పరీక్ష (CA ఫైనల్) కు ఇంతకు ముందు ఈ సంస్థ నుండి లబ్ధి పొంది వుండరాదు. | - S.S.C. మార్కుల పత్రం<br>- IPCC (రెండు గ్రూపులూ) ఉత్తీర్ణుడైనట్లు ఋజువు<br>- CA ఫైనల్ పరీక్షకై రిజిస్ట్రేషన్ మరియు ఫీజు చెల్లింపు ఋజువు.<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే) | 20,000/- (రూ. ఇరవై వేలు మాత్రమే) |

భారతీ విద్యా పధకం అనుబంధం

**2019-20 విద్య సంవత్సరానికి కోర్సు వారీగా అర్హత నిబంధనలు, ఆర్థిక సహాయం వివరాలను సూచించే పట్టిక**

| చదువుతున్న కోర్సు | అర్హతలు | అప్ లోడ్ చేయవలసిన డాక్యుమెంట్లు | ఆర్థిక సహాయం రూ. |
|---|---|---|---|
| పోస్ట్ గ్రాడ్యుయేషన్ [గ్రాడ్యుయేషన్ (10+2-+3) తర్వాత 2సం.లు లేక అంతకు మించిన వ్యవధి గల ఏ కోర్సు అయినా ఈ విభాగంలో వస్తుంది. అంటే M.Sc., M.A., M.Com., M.Tech., M.D., M.Pharm., M.B.A. మొ.] | - తల్లిదండ్రులు/ సంరక్షకుడు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.<br>- తల్లిదండ్రుల/ సంరక్షకుని వార్షికాదాయం రూ.3 లక్షల లోపు వుండాలి.<br>- 2019-20 విద్యా సంవత్సరంలో భారత దేశం లో ఎక్కడైనా ఏదైనా గుర్తింపు పొందిన, ప్రసిద్ధి చెందిన కళాశాలలో చదువుతూ వుండాలి.<br>- వెనుకటి సంవత్సరము (ల) అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించి వుండాలి. | - 2019-20 విద్యా సంవత్సరానికి కళాశాల/ విద్యా సంస్థ/ విశ్వవిద్యాలయం ఇచ్చిన స్టడీ సర్టిఫికేట్<br>- వెనుకటి సంవత్సరాల మార్కుల పత్రాలు అన్నీ (ఎస్.ఎస్.సి. తో సహా)<br>- విద్యార్థి పేరిట వున్న ఆంధ్రాబ్యాంకు/ స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా పాస్ పుస్తకం. (ఆంధ్రప్రదేశ్ వెలుపల చదువుతున్న విద్యార్థుల విషయంలో ఏ జాతీయ బ్యాంకులో ఖాతా అయినా ఆమోదయోగ్యమే) | 10,000/- (రూ. పది వేలు మాత్రమే) |